# 32

# పెద్ద సందేశంతో చిన్న పుస్తకం

## (10:1-8, 11)

మన గత రెండు పాఠాలు ఆరవ బూరచుట్టు తిరిగాయి. 10వ అధ్యాయం మనం ఆరంభిస్తుండగా, చివరి బూర మ్రోగించడానికి వేచియున్నాం. దీనికి బదులు, యితర దర్శనాలతో దాదాపు రెండు అధ్యాయాల వర్ణనకు అంతరాయం కలిగింది. 11:15వరకు చివరి బూర మ్రోగింపబడలేదు.

ఆరవ ముద్ర విప్పడానికిని (6:12-17), ఏడవ ముద్ర విప్పడానికిని (8:1-5) మధ్య అదే విధమైన అంతరాయం మనకుంది. ఆ రెండు ముద్రలకు మధ్య 144,000 మంది ముద్రించబడడం ఉంది (7:1-8) సింహాసనము ఎదుట లెక్కింప శక్యము కాని జనులను గూర్చిన దర్శనముంది (7:9-17).

ఏదియెలాగున్నా, ముద్రల మధ్య కలిగిన అంతరాయానికిని, బూరల మధ్య కలిగిన అంతరాయానికిని మధ్య వ్యత్యాసముంది: ముద్రల మధ్య విరామ కాలము ప్రాథమికంగా సంఘాన్ని ఆదరించడానికి చిత్రింపబడింది; బూరలకు మధ్య ఉన్న విరామ కాలం సంఘాన్ని సవాలు చేయనుద్దేశింపబడింది. “ఈ బాధలు కలిగేటప్పుడు సంఘానికి ఏమి సంభవించనైయుంది?” అనే ప్రశ్నకు బదులు చెప్పడానికి ముందటి విరామముంది. “కలత చెందే ఈ కాలంలో సంఘం ఏమి చేయాలి?” అనే ప్రశ్నకు బదులు చెప్తుతుంది.

“అంతరాయము,” “విరామ కాలము,” “నిలుపుట” అనే పదాలు వినియోగించినా, 10:1-11:14 ప్రాముఖ్యమైనది కాదని గాని, లేక ప్రకటన ఉద్దేశంనుండి యోహాను ప్రక్కకు తొలిగాడని కాని నేను ఆలోచన చెప్పడం లేదని త్వరపడి చెప్పనిమ్ము. ప్రకటన ప్రారంభపు మాటల్లో, ఈ గ్రంథం యొక్క సందేశాన్ని వినేవాని మీదను, “గైకొనువాని” మీదను దీవెన ప్రకటింపబడింది (1:3). 10:1-11:14 అనే భాగం లేకుంటే, మనం ఏమి “గైకొనాలో” అనే విషయం ఖచ్చితంగా తెలిసేది కాదు. ప్రక్క దారులుగా కన్పించే యివి గ్రంథంలో బహు విలువైన భాగాలై ఉంటాయి. అవి క్రైస్తవులను వ్యాజ్యానికి మధ్యలో నిలిపి దేవుని మహా గొప్ప సంకల్పంలో మన పాత్రను పేర్కొంటుంది.

10:1-11:14లో మూడు ప్రత్యేకమైన సవాలులు యివ్వబడ్డాయి. మొదటిది 10వ అధ్యాయంలో కన్పిస్తుంది. అది దేవుని సందేశాన్ని వ్యక్తం చేసి, అది ఎలా స్వీకరించాలో తెలుపుతోంది. ఈ పాఠంలో, ఆ సందేశాన్ని అభినందించే అవసరత మీద నిఘా పెట్టుదాం (దృష్టి నిలుపుదాం). తరువాత పాఠం ఆ సందేశాన్ని స్వంతం చేసుకునేదానిపై ఉంటుంది.

## సందేశపు శ్రేష్ఠతను అభినందించు (10:1, 2)

పాపంలో మునిగియున్న సమాజాన్ని మనం ఎదుర్కొన్నప్పుడు, మనం అల్పుల మన్నట్టును, శక్తి హీనులమన్నట్టును భావిస్తాం. రోము యొక్క బహు బలమైన శక్తిని ఎదుర్కొన్నప్పుడు ఆది సంఘ సభ్యులు ఆలాగే ఫీలైయుండి ఉంటారు. 10వ అధ్యాయపు ప్రారంభ దృశ్యం అధికారము, బలము అనేవాటిపైన సందేశాన్ని యోహానుకు అందించడానికి గాను దేవుడు బలిష్ఠుడైన ఒకని పంపాడు:

> బలిష్ఠుడైన[1] వేరొక దూత పరలోకమునుండి దిగి వచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను, ఆయన శిరస్సు మీద ఇంద్రధనుస్సుండెను; ఆయన ముఖము సూర్యబింబమువలెను ఆయన పాదములు అగ్ని స్తంభములవలెను ఉండెను. ఆయన చేతిలో విప్పబడియున్న యొక చిన్న పుస్తకముండెను (1, 2ఎ వచనాలు). (పేజీ 80 చూడు.)

ముందు, "దాని ముద్రలు తీసి ఆ గ్రంథము విప్పుటకు యోగ్యుడైనవాడెవడని బలిష్ఠుడైన యొక దేవదూత బిగ్గరగా ప్రచురించాడు" (5:2). ఇప్పుడు, "మరొక బలిష్ఠుడైన దేవదూత" తన ప్రత్యక్షతను కనుపరచాడు.

యు. ఎస్‌లో దూతలంటే వెర్రి. అనేక యిండ్ల లోపలి అలంకరణలో దూతల బొమ్మలు వేరొక రకంగా వాటి ప్రతి రూపాలు భాగమైయుంటాయి. అయినా ప్రకటన 10లోని మేఘం ధరించుకొని, శిరస్సు మీద ఇంద్రధనుస్సు కలిగి, సూర్య బింబమువలె ప్రకాశించు ముఖమును అగ్ని స్తంభములవంటి పాదములను కలిగియున్న దూతకు సాటియైన బొమ్మ ఏదీ ఉండదు. "ప్రకటనలోని దూతలు రూబేను పెయింటింగుల్లోనుండి వచ్చిన పుష్టిగానుండు ముద్దు బిడ్డలు కావు.[2] లేక గిలిగింతల తగరపు అంచులు గలిగి క్రిస్మస్ నాటికల్లోని బాలికలు కారు, అపొకలిప్టిక్ దూతలు – అధికమైన, అగ్నిమయమైన సముద్రమంత అంగలు వేసే జీవులు, వారి నాసికారంధ్రాల్లో నరకం, వారి కన్నుల్లో పరలోకం గోచరిస్తుంది అని" Eugene Peterson అన్నాడు.[3] "వీణెల మీద ఉత్సాహం లేనట్టు వాయించే పిరికితనం గలవారే దూతలనే భావన" ప్రకటన గ్రంథం తొలిగించాలని Michael Wilcock అన్నాడు.[4]

1వ వచనంలో వర్ణింపబడిన బలిష్ఠుడగు దూత వర్ణన అటు తండ్రిని, యిటు కుమారుని సందర్భంలో ముందుగా ఉపయోగింపబడిన పదాలను గుర్తు చేస్తుంది: దూత "మేఘమును ధరించుకొని" ఉన్నాడు, యేసు "మేఘారూఢుడై వచ్చును" (1:7). దూత తలమీద "ఇంద్రధనుస్సు" ఉంది, దేవుని "సింహాసనము చుట్టు ఇంద్రధనుస్సు" ఉంది (4:3). యేసు ముఖము "మహా తేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె ఉండెను" (1:16). అలాగే ఈ దూత ముఖము "సూర్యునివలె" ఉంది. దూత పాదాలు "అగ్ని స్తంభాలుగా ఉన్నాయి"; అలాగే క్రీస్తు "పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమైయుండెను" (1:15). ఈ వివరాలు, వీటితోపాటు ఆ దూత పరలోకమునుండి వచ్చిన వాస్తవం – అతడు ప్రభువు యొక్క వార్తాహరుడనే దాన్ని నొక్కి చెప్తుతుంది.[5]

(మేఘము, సూర్యుడు, మండుచున్న స్తంభాలు) తీర్పు సింబల్స్ మరియు కనికరపు సింబల్ (ఇంద్రధనుస్సు) ఆ దూత తెచ్చిన సందేశాన్ని తెలుపుతున్నాయి: చేదైన తీపి సందేశం (10:9, 10), తీర్పు కనికరముల సందేశం.

తన చేతిలో "తెరువబడిన చిన్న పుస్తకమునందు" ఆ సందేశముంది (2ఎ వ.). తెరువబడిన ఈ చిన్న పుస్తకం ఈ అధ్యాయపు కేంద్రమైయుంది. ఇది 11 సార్లు అన్నే వచనాలలో ప్రస్తావించబడింది.[6] ఈ అధ్యాయం ఆరంభంలో యివ్వబడిన వివరాలు దేవుని యొద్దనుండి పంపబడిన సందేశాన్ని నొక్కి చెప్తుతుంది. Leon Morris యిలా రాశాడు,

> గుర్తింపులేని చిన్న సంఘపు సభ్యులని లోకం క్రైస్తవులను తృణీకరించింది. వారు దేని పక్షంగా నిలిచియున్నారో అది ఏ లెక్క లేనిదిగా వారు భావించారు. వారి విశ్వాసము దేవుని వాక్యం మీద ఆధారపడియుంది, ఆ వాక్యము ఈ మహా గంభీరమైన వ్యక్తి చేతిలో ఉంది, అతడు భూమిని సముద్రాన్ని కొలవేశాడు. దేవుని వాక్యము బహు అమితంగా ప్రాముఖ్యమయ్యింది. అది మానవ విషయాలన్నిటిని అధిగమించి యుంది.[7]

ఆ చిన్న పుస్తకాన్ని Morris "దేవుని వాక్యము" అన్నాడు. "ఆ 'చిన్న పుస్తకం' ఏమైయుంది?" అనే ప్రశ్న ముందుకు వస్తుంది. కొన్ని ప్రతిపాదనలు మనం కొంత నిశ్చయతతో చేయగలం.[8] (1) మొత్తం మీద దేవుని ఏర్పాట్లు ఉద్దేశాలకు ఈ పుస్తకం సంబంధించింది. "దేవుని మర్మము" ప్రయోగపు నోట్సును చూడు (10:7). ఈ పాఠంలో తరువాత (2) అది సువార్తకు లింకు కలిగియుంది: "ప్రచురించెను"[9] అని 10:7లో తర్జుమా చేయబడిన గ్రీకు పదానికి అక్షరార్థం "సువార్త ప్రకటించుట" అని.[10] (3) అది చేదుగాను తియ్యగాను ఉంది (10:9, 10). (4) దానిలోని సమాచారం యోహాను ప్రవచనంతో సంబంధం కలిగియుంది: యోహాను ఆ పుస్తకాన్ని తిన్న తరువాత, ఆ పనిని తిరిగి చేయడానికి అతడు సిద్ధంగా ఉన్నాడు (10:10, 11).

ఆ చిన్న పుస్తకమంతా లేక దానిలో కొంత బైబిలైయుందని ఎక్కువ మంది రచయితలు ఒప్పింపబడ్డారు. ప్రకటన గ్రంథానికి పూర్వ చరిత్ర అందించే పాత నిబంధన భాగాలు అది కలిగియున్నట్టు కొందరు నమ్ముతారు. ఆ చిన్న పుస్తకం క్రొత్త నిబంధన అంతా అని కొందరు భావిస్తారు. యోహానుకు అంతకుముందు బయలుపరచబడని ప్రకటన గ్రంథపు భాగమైయుందని బహు సాధారణమైన వివరణయై ఉంది: 11వ అధ్యాయం, లేదా 12వ అధ్యాయంనుండి గ్రంథం అంతమయ్యేవరకు.[11]

ఆ చిన్న పుస్తకంలోని అసలైన విషయాలేవో ఈ లేఖన భాగము బయలుపరచనందున, ఈ విషయంలో మౌఢ్యంగా ఉండ వీలుపడదు.[12] ఈ చిన్న పుస్తకము దేవుని సందేశం కలిగియున్నది – గనుక అది అతి ప్రాముఖ్యమైనదై ఉందని మనం మౌఢ్యంగా ఉండవచ్చు!

దేవుడు ఏది మాట్లాడినా, జనులు ఆలకించడానికి సిద్ధంగా ఉండాలి (కీర్తనలు 81:8, 11, 13)!

## సందేశం యొక్క సార్వత్రికతను అభినందించు (10:2, 3, 5, 8, 11)

తరువాత వివరములో వర్తమానం యొక్క ప్రాముఖ్యత యింకా ముందుకు నొక్కి చెప్పబడింది: పరలోక సంబంధమైన ఆ వర్తమానికుడు "తన కుడిపాదము సముద్రము మీదను[13] ఎడమపాదము భూమిమీదను మోపి" (2బి వ.), ప్రత్యేక ప్రాముఖ్యతను గుప్తం చేస్తూ ఈ వివరం మూడుసార్లు ప్రస్తావించబడింది (2, 5, 8 వచనాల్లో).

దూత యొక్క రూపం జయించు హీరోలా లేదు. భూమిమీదను సముద్రంమీదను తన పాదాలు ఒక్కసారిగా నిలిపాడండే వాటిపై అతని అధికారాన్ని సూచిస్తున్నాయి. పైగా, తాను తీసికొని వచ్చిన సందేశం సార్వత్రికమైనదని తెలుస్తుంది. సమస్త సృష్టికి అందేలాటి స్వరంతో ఆ దూత బిగ్గరగా పలికాడు (3 వ.). (3వ వచనాన్ని 5:2, 3లతో పోల్చి చూడు.) ఈ అధ్యాయపు ముగింపు మాటలచే అది యింకను అమలుచేయబడింది. "ప్రజలను, జనములను, ఆ యా భాషలు మాట్లాడువారిని యోహాను ఈ ప్రకటనలో జత కూర్చాడు" (11 వ.) – యిలాటి జాబితా ప్రతి స్థలములోని ప్రతి వ్యక్తిని చేర్చుతుంది (7:9; 11:9; 17:15 చూడు).

దేవుని సంకల్పము, ఆయన ఏర్పాట్లు "సర్వలోకానికి" సంబంధించినవే గాని ఏర్పరచ బడిన కొందరికి మాత్రమే సంబంధించినవి కావు (మార్కు 16:15) అది లోకమంతటికి, "సమస్త జనములకు" (మత్తయి 28:19), నీతో, నాతో చేర్చి "మనుష్యులందరికి" (1 తిమోతి 2:4; తీతు 2:11).

## సందేశపు కట్టుబాటును అంగీకరించు (10:3, 4)

చిన్న పుస్తకం యొక్క ప్రధానమైన విషయాల్లో ఒకటేమంటే, అది తెరవబడింది, అది ప్రతి కన్ను చూచేలా అందుబాటులో ఉంది. "జీవమునకును, భక్తికిని కావలసినదంతా" దేవుడు లభ్యమయ్యేలా చేశాడు (2 పేతురు 1:3). క్రైస్తవ జీవితం ఎలా జీవించాలో మన మరణ సమయాన్ని పరలోకానికి ఎలా వారసుడవు కావాలో ఆ సంగతులు ఆయన బయలుపరచాడు.

మరోవైపు, ప్రతిదీ తెలుసుకోవలసిన అవసరం మనకు లేదు.[14] కొన్ని సత్యాలను తండ్రి మనకు *బయలుపరచలేదు.* "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును" (ద్వితీయోపదేశకాండము 29:29ఎ). "రహస్యంగా ఉంచింది ఏదో బయలుపరచబడింది అంతే ప్రాముఖ్యం" అని ఒక వ్యక్తి అన్నాడు.

బైబిలు సమాధివలె మౌనంగా ఉన్న కొన్ని ప్రశ్నలకు మనం జవాబులు కావాలని కోరుతూ ఉంటాం. మన కుతూహలాన్ని సంతుష్టిపరచడానికి బైబిలు వ్రాయబడలేదని మనస్సులో ఉంచుకోవాలి. "ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును" అవసరమైనది మనకు యివ్వబడింది (2 తిమోతి 3:16). తన ప్రజలు తెలుసుకొనవసరం లేని సందేశాన్ని కొన్నిసార్లు నిలిపివేస్తాడన్న సంగతిని మనం తెలుసుకోవాలి.

దూత "సింహము గర్జించునట్లు[15] గొప్ప శబ్దముతో ఆర్భటించెను. ఆయన ఆర్భటించినప్పుడు ఏడు ఉరుములు వాటివాటి శబ్దములు పలికెను" (3 వ.). "ఏడు ఉరుముల" శబ్దములు మన దృష్టిని ఆకట్టుకొంటున్నాయి. ఏడు సంఘాలకు ఏడు ఉత్తరాలు, ఏడవ ముద్రగల గ్రంథం, ఏడు బూరలు ఉన్నాయి. ఇప్పుడు "ఏడు ఉరుములు" మనకున్నాయి (KJV).[16] ఆ ఏడు ఉరుములు ఏమి చెప్పుతాయో యోహానుకు మనం ఎదురు చూద్దాం.

"ఆ యేడు ఉరుములు పలికినప్పుడు" "నేను వ్రాయబోవుచుండగా" అని యోహాను అన్నాడు (4ఎ వ.).[17] ఇది సహజమైన స్పందన. "నీవు చూచినదానిని పుస్తకములో వ్రాయుమని అతడు చెప్పబడ్డాడు గదా? [వినినవి అని అందు గుప్తం చేయబడింది]" 1:11ఎ). "కాగా నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, ... వ్రాయుము" అని అతడు ఆజ్ఞాపించబడ్డాడు (1:19). అతడు ఆ ఏడు ఉరుములను గూర్చిన సందేశం వినినప్పుడు, అతడు తన కలాన్ని సిరాలో ముంచి వ్రాయబూనినట్టున్నాడు.

అతడు అలా చేయబోగా ఒక వింత! – ప్రభువు అతన్ని నిలుపు చేశారు. "–ఏడు ఉరుములు పలికిన సంగతులకు ముద్రవేయుము,[18] వాటిని వ్రాయవద్దని పరలోకము నుండి యొక స్వరము పలుకుట వింటిని" (4బి వ.).[19]

ఆ ఏడు ఉరుముల సందేశం ఏమైయుంటుందో[20] దాన్ని దాఖలు చేయడానికి యోహానుకు దేవుడు ఎందుకు అనుమతి నియ్యలేదో చెప్పడానికి వ్యాఖ్యానకర్తలు ఎన్ని పేజీలను నింపారో చూడడానికి వింతగాను ఆశ్చర్యంగాను ఉంటుంది.[21] అది "ఏమో" మనం తెలుసుకోవాలని దేవుడు కోరియుంటే, యోహానుచేత అది వ్రాయించియుండేవాడే. "ఎందుకో" అనేది మనం తెలుసుకోవాలని ఆయన కోరియుంటే యోహానుచేత అది వ్రాయించి యుండేవాడే. దేవుడు మౌనంగా ఉన్నప్పుడు దాన్ని గౌరవించడం మనకు ఎంత కష్టమైయుంటుందో!

ఏడు ఉరుముల సందేశాన్ని యోహాను రికార్డు చేయడానికి దేవుడు అనుమతించలేదన్న వాస్తవానికి అర్థమేమంటే – క్రీస్తు ఎప్పుడొస్తారో ఖచ్చితంగా చెప్ప ప్రయత్నించినవారు, ఆ సంభవానికి ముందుగాని వెనుకగాని వెంటనే ఏమి జరుగుతుందో చెప్పగలిగేవారు ఈ సమాచారాన్ని పొందియుండవచ్చు. చిక్కు సమస్యలో ప్రాముఖ్యమైన భాగం లేకపోయినందున, వారు నిర్మించే అపొకలిప్టిక్ ఏ సినారియో అయినా అనుమానించవలసియుంటుంది!

> ఉరుములు ముద్రించబడతాయి అనే మన తెలివికి ఆపై విలువ ఏమంటే ఈ గ్రంథాన్ని బట్టి తేదీ నిర్ణయించడమనే కొన్ని ప్రవచన సంకల్పాలకు వ్యతిరేకంగా యిది హెచ్చరికయై ఉంటుంది.[22]

> ... భవిష్యత్తును గూర్చి ప్రవచనాలు చెప్పకుండ బహు జాగ్రత్తగా ఉందాం. అతి ముఖ్యమైన విషయాన్ని మనం వదలిపెట్టుతూ ఉండవచ్చు![23]

> ... ఈ ఉరుములు ఏమి చెప్పాయో మనుష్యులు ఎరిగే పర్యంతం (వారు ఎన్నడూ ఎరుగలేరు), ఈ ప్రవచనములో ప్రవచింపబడేవాటి విషయం తేదీలే చెప్పకూడదు.[24]

ఎదురు చూడని గడియలో తాను వస్తానని యేసు తెలిపారు (మత్తయి 24:44; 1 థెస్సలొనీకయులకు 5:2; 2 పేతురు 3:10; ప్రకటన 3:3లను చూడు). "అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును) గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు" అని కూడ ఆయన అన్నారు (మత్తయి 24:36). దేవుని మౌనాన్ని మనం గౌరవించి తీరాలని నేను మరోసారి అంటున్నా.

## సందేశం యొక్క మారని స్థితిని గుర్తించు (10:5-7)

ఉరుముల ధ్వని సంగతి వ్రాయవలదని యోహాను ఆదేశింపబడిన మీదట, గంభీరమైన నిశ్శబ్దం నెలకొన్నది. "మరియు సముద్రముమీదను భూమిమీదను నిలిచియుండగా నేను చూచిన ఆ దూత తన కుడిచెయ్యి ఆకాశముతట్టు ఎత్తి" (5 వ.).[25] పరలోక వాసియగు దేవుని ఎదుట ప్రమాణం చేయడానికి అది వాడుకయైన సంజ్ఞ. (ద్వితీయోపదేశకాండము 32:40; దానియేలు 12:7లను చూడు.)[26]

"–పరలోకమును అందులో ఉన్నవాటిని, భూమిని అందులో ఉన్నవాటిని, సముద్రమును అందులో ఉన్నవాటిని సృష్టించి, యుగయుగములు జీవించుచున్నవాని తోడు" అని ఆ దూత ఒట్టు పెట్టుకొని[27] (6ఎ వ.). ఒట్టు పెట్టుకొనడానికి యింతకు మించిన ప్రమాణము చేయడం కష్టం![28] గనుక ఆ ఒట్టుపెట్టుకొనడంతో అసాధారణమైన పర్యవసానాలు కొనసాగాయి:

> ఇక ఆలస్యముండదు గాని యేడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను (6, 7 వచనాలు).

పవిత్రమైన ఈ ప్రమాణం యొక్క పూర్తి ప్రాముఖ్యతను గ్రహించడానికి గాను, అందులో ఉన్న రెండు పదాలను మనం పరీక్షించాలి. మొదటిగా "ఆలస్యము" అనే పదాన్ని చూద్దాం: "ఆలస్యము" అనేదానికి బదులు KJV "సమయము" అని ఉంది. గ్రీకు పదం *chronos* అనేదానికి అది చెడ్డ తర్జుమా ఏమీ కాదు, "కాలమునకు" గ్రీకు పదాల్లో అది ఒకటి.[29] KJV తర్జుమాను ఆధారం చేసుకొని, "నిత్యత్వం ఆరంభమైనప్పుడు కాలమనేది ఉండదు" అనే సిద్ధాంతాన్ని మనుష్యులు బహుగా వ్యాప్తి చేశారు. అది నిజం కావచ్చు కాకపోవచ్చు,[30] కాని ఆ దూత సూచించే పాయింటు అది కాదు. 7వ వచనంలో దాన్ని వెంబడించిన మాటలను గమనించు, "దేవుని మర్మము" సమాప్తమగుననే విషయాన్ని ఆ దూత నొక్కి చెప్తుతున్నాడు – అది నెరవేర్చబడేవరకు ఏ మాత్రం సమయం *గడచిపోదు. Chronos* అనే మాటను "ఆసల్యము"[31] అని కూడ తర్జుమా చేయవచ్చు గనుక, "ఆలస్యము" అని లేఖనపు భావాన్ని సరిగా వ్యక్తపరచుతోంది గనుక, ఆ పదం NASB, NKJV మరియు యింకను అనేక తర్జుమాలలో ఉపయోగించబడింది.

రెండవది, "దేవుని మర్మము" అనే ప్రయోగాన్ని మనం పరీక్షించాలి. (క్రొత్త నిబంధన

అంతటిలో[32] ఉపయోగింపబడిన) "మర్మము" అనే పదం – ప్రత్యేకమైన అంతర్ దృష్టిగల ఏర్పరచబడిన కొందరిచేతనే మర్మ గ్రంథమైన బైబిలు యొక్క "లోతైన సత్యాలు" గ్రహింపబడగలవనే వారిచేత అపార్థం చేయబడింది. సాధారణంగా, "చిక్కుపరచి లేక గ్రహింపును తప్పించుకొనిపోయేదనే"[33] అర్థంతో "మర్మము" అనే పదాన్ని క్రొత్త నిబంధన ఉపయోగించలేదు. కాని, "గతంలో అర్థం కానిది (లేక గ్రహింపలేనిది) యిప్పుడు ప్రభువుచే *బయలుపరచబడినదాన్ని* సూచిస్తుంది."[34] "యుగములలోను తరములలోను మరుగు చేయబడియున్న మర్మము ... తన పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను" అని పౌలు పలికాడు (కొలస్సయులకు 1:27). దేవుడు "తన చిత్తమును గూర్చిన మర్మమును" బయలుపరచినట్టు ఎఫెసీయులకు వ్రాసినప్పుడు అతడు నొక్కి చెప్పాడు (ఎఫెసీయులకు 1:9; 3:3, 4, 9లను చూడు).

ఒకప్పుడు "రహస్యముగా" ["మర్మముగా ఉంచి"] "తన పరిశుద్ధులకు యిప్పుడు బయలుపరచిన మర్మమేమి"? క్రొత్త నిబంధనలో "రాజ్య మర్మము" (మార్కు 4:11), దేవుని ఉద్దేశాల్లోనికిని, సంకల్పంలోనికిని అన్యజనులు ఎలా చేర్చబడ్డారో అనే "మర్మము" (రోమా 11:25; ఎఫెసీయులకు 3:4–6), పునరుత్థానము యొక్క "మర్మము" (1 కొరింథీయులకు 15:51), క్రీస్తుకును సంఘమునకును మధ్యగల బాంధవ్య "మర్మము" (ఎఫెసీయులకు 5:32), "సువార్త మర్మము" (ఎఫెసీయులకు 6:19), మరియు "క్రీస్తు మర్మము" (కొలస్సయులకు 4:3), "విశ్వాస మర్మము" (1 తిమోతి 3:9), సశరీరుడుగా ప్రత్యక్షుడైన "మర్మము" (1 తిమోతి 3:16). ఈ "మర్మాలన్నీ" – యేసునందు ఆయన ద్వారా దేవుని విమోచనా సంకల్పమనే మహా గొప్ప "మర్మమనేదానిలో" భాగమైయున్నాయి.

"బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు గుప్తమైయున్న క్రీస్తే దేవుని మర్మమైయున్నట్టు" పౌలు నిర్వచించాడు (కొలొస్సయులకు 2:2, 3). "మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడని" కొలొస్సయులకు 1:26, 27లో "మర్మాన్ని" అతడు సూచించాడు. ఎఫెసీయులకు 3లో, "మర్మాన్ని" గూర్చి అతడు వ్రాసినప్పుడు (3, 4, 9 వచనాలు చూడు), "సువార్త యొక్క ఆవశ్యకతను" (6 వ.) "సంఘము యొక్క ప్రాముఖ్యతను" (10 వ.) గూర్చి అతడు మాట్లాడాడు. "మన ప్రభువైన క్రీస్తుయేసునందు (ఆయన) చేసిన నిత్య సంకల్పము చొప్పున" (11 వ.). రోమీయులకు వ్రాసిన పత్రికను పౌలు ముగించుతూ యిలా అన్నాడు, "అనాదినుండి రహస్యముగా ఉంచబడి యిప్పుడు ప్రత్యక్షపరచబడిన మర్మము" ననుసరించి సమస్తమైన అన్యజనులు విశ్వాసమునకు విధేయులగునట్లు యేసుక్రీస్తును గూర్చిన ప్రకటన ..." (రోమా 16:25, 26).

"తన సేవకులగు ప్రవక్తలకు" ఆశ్చర్యకరమైన విమోచనా మార్గాన్ని దేవుడు "ప్రకటించినట్లు" ప్రకటన 10లోని దూత తెలిపాడు (7బి వ.).[35] ఏడవ దూత బూర ఊదడంతో దేవుని ఏర్పాట్లు ఉద్దేశాలు "సమాప్తమౌతాయని" అతడు యింకా నొక్కి చెప్పాడు (7ఎ వ.; 11:15 చూడు). Wilcock దూత మాటలను యిలా సంగ్రహం చేశాడు: "దేవుని క్యాలండరులో తరువాత సంఘటన 7వ బూర, అదే అంతం."[36]

దేవుని వాగ్దానములు నిశ్చయమైనవని దూత ప్రచురించాడు. దేవుని న్యాయమనే క్యాలండరుకు రోమా ప్రభుత్వం యొక్క అన్యాయపు కాల నిర్ణయపు పట్టిక రెండవ

స్థానాన్ని ఆక్రమించుకొంటుంది. దేవుని శత్రువులు అతి చెడ్డదాన్ని జరిగించినా; దేవుని శాసనాలను అది రద్దుపరచనేరదు.

దేవుని వాగ్దానాలు యింకను నిశ్చయమైనవై ఉన్నాయి. దేవుని వాక్యము ఎన్నటికిని తొలిగిపోదు (మత్తయి 24:35; 1 పేతురు 1:23). నీవు దాన్ని నమ్ముకోవచ్చు!

## ముగింపు

ఆ చిన్న పుస్తకం ఏమైయున్నా, అది దేవుని యొద్దనుండి వచ్చిన సందేశం, ఆయన నోటనుండి వచ్చిన ప్రతి మాట యొక్క స్వభావాన్ని అది కలిగియుంది: ఈ సందేశము గంభీరమైనది, సార్వత్రికమైనది, బంధించునది, మారనిదైయుంది. గనుక యోహాను దాన్ని అభినందించాలి, ప్రేమించాలి, స్వీకరించాలి, గుర్తించాలి – నేటి కొరకైన దేవుని సందేశమైన బైబిలుకు మనం లోబడాలి.

ప్రాచీన గ్రంథం, కొన్నిసార్లు అవతల పడవేసినదానిలో నిజ సత్యము కన్పిస్తుందని గ్రహింపక, "సత్యము" అని పిలిచేదాన్ని పిచ్చిగా వెదకడంలో లోకము మునిగియుంది. ఒక కవి యిలా అన్నాడు:

> సత్యంకొరకు లోకాన్ని వెదుకుతాం; మనం ఏరుకుంటాం
> మంచి, పవిత్రమైన, అందమైనదాన్ని,
> చెక్కబడిన రాయినుండి లిఖింపబడిన చుట్టవరకు
> ఆత్మ యొక్క ప్రాచీన పుష్ప వనములు;
> మరియు, శ్రేష్ఠమైన దాని వెదకి అలసినవారు,
> మా అన్వేషణనుండి భారముతో వెనుతిరిగితిమి,
> ఋషులు చెప్పినదంతా కనుగొనడానికి
> మన తల్లులు చదివిన గ్రంథంలో ఉంది.[37]

మనం బైబిలును అభిమానిస్తున్నామా? దాన్ని మనం అభినందిస్తున్నామా? దాన్ని మనం అంగీకరిస్తున్నామా? మన జీవితాలకు చట్టంగా దాన్ని మనం గుర్తిస్తున్నామా? అలా మనం చేసినట్టయితే, దాని విధులకు లోబడువారమై ఉంటాం.[38]

---

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

---

ఈ పాఠాన్ని తరువాత పాఠాన్ని రెండు మెయిన్ పాయింట్ల ఏక పాఠంగా చేయవచ్చు: (1) సందేశాన్ని అభినందించు; (2) సందేశాన్ని సొంతం చేసికో. ఈ అధ్యాయాన్ని మరోవిధంగా విభజించడం (1) సందేశం యొక్క శీలం. (2) సందేశం ఆదేశించేది.

"Church of Prophets and Martyrs" అనే తన ప్రచురించని ప్రసంగంలో, John Risse దూత దృష్టిలోనుండి 10వ అధ్యాయాన్ని కవర్ చేశాడు: (1) దూత వర్ణన (1–4 వచనాలు), (2) దూత ప్రచురణ (5–7 వచనాలు), (3) దూత డైరెక్షన్స్ (8–11 వచనాలు).

10వ అధ్యాయం రచయితలను ఆకట్టుకొంది. ఈ పాఠం మీద వీలయ్యే పేర్లు: "నిలిచియుండు వాక్యము,"[39] "ముగింపబడిన మర్మము,"[40] "కనికరపు మర్మము,"[41] "విమోచన సువార్త,"[42] "ఇంద్రధనుస్సు దూత."[43] ఇతర సాధ్యమయ్యే పేర్లు "పెద్ద దూత చిన్న పుస్తకం," "తెరువబడిన చిన్న పుస్తకం."

---

సూచనలు

[1]KJVలో "mighty" అని ఉంది. దూతలందరు శక్తివంతులు లేక బలవంతులు (కీర్తనలు 103:20 చూడు), అయితే కొందరు యితరులకంటె బలీయంగా ఉన్నట్టు కన్పిస్తారు (అంటే, కొందరు దూతలకు యితర దూతలకంటె ఎక్కువైన శక్తియు అధికారమును కలిగియున్నారు). [2]Peter Paul Rubens (1577-1640) తన దినాల్లో ప్రఖ్యాతిగాంచిన చిత్రకారుడు. అతని చిత్రాలు అనేకాలకు మతపరమైన చర్చనీయాంశముంటుంది. [3]Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 104. [4]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 100. [5]ఆ దూత యేసేనని కొందరు అనుకుంటారు, కాకపోవచ్చు: (1) యేసు దూత అని గ్రంథంలో మరెక్కడా ఎన్నడూ పిలువబడలేదు. (2) "వేరొక" అనే పదం "ఒకే రకానికి చెందిన మరియొక" అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. (3) 6వ వచనంలోవలే మహిమపరచబడిన ప్రభువు ఒట్టుపెట్టుకొనడాన్ని చిత్రించు కొనడమే కష్టమౌతుంది. ఒక ప్రత్యేకమైన దూతయని సూచించడానికి ప్రయత్నాలు జరిగాయి. (ఉదాహరణకు, గబ్రియేలు) లేదా చరిత్రలో ఒక నరమాత్రుడని. లేఖన భాగానికి సంబంధించినంత మట్టుకు "వేరొక బలమైన [పేరు చెప్పబడని] దూత" దేవునిచే పిలువబడ్డాడు. [6]చిన్న పుస్తకానికి సంబంధించిన సర్వనామాలు ఈ ప్రతిపాదనలో చేర్చబడ్డాయి. [7]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 134. [8]5వ అధ్యాయంలోని ముద్రింపబడిన గ్రంథం యిది కాకపోవచ్చు: (1) 5వ అధ్యాయంలోనిది "సాధారణమైన" సైజులో ఉన్నట్టు కన్పిస్తుంది. యిదియైతే "చిన్న" పుస్తకమని చెప్పబడింది. (2) 5వ అధ్యాయంలోనిది ముద్రలతో ప్రారంభింపబడగా, యిది తెరువబడినదై యుంది. తెరువబడినట్టు ప్రారంభం కాగా తెరువబడినట్టు నిలిచియున్నట్టు వాడబడిన క్రియావాచకం తెలుపుతుంది. [9]KJVలో "declared" అని ఉంది. [10]*Euangelion* అనే క్రియావాచకంనుండి "మంచి వార్త," "సువార్త" "ప్రకటించుట" అని తర్జుమా చేయబడింది. NASB మార్జిన్ నోట్సు చూడు.

[11]ఆ చిన్న పుస్తకం 12వ అధ్యాయంనుండి సందేశాన్ని కలిగియున్నదని నా భావన. "రాజులకు" ప్రకటించుటకు ఈ చిన్న పుస్తకం యోహానుకు యోగ్యత కలిగించింది (10:11), 17వ అధ్యాయం రాజులను గూర్చి ఎక్కువ తెలుపుతుంది. [12]10:11 వంటి చిన్న సందేశాన్ని అది కలిగియుండవచ్చు. ప్రభువు పక్షంగా మాట్లాడడంలో ఏమి ఉందో యోహానుకు తెలుసు ఆ సందేశాన్ని కొనసాగించడంలో తియ్యని చేదుకు సవాలు చేయబడియుండవచ్చు. [13]నీ శ్రోతలకు వివరించేటప్పుడు, సముద్రం అగ్ని స్తంభంవలె పొంగుటను గూర్చి వివరించు. [14]కొన్ని సంగతులు మనకు చెప్పబడినా అర్థం కావు (యెషయా 55:8, 9). [15]యిర్మీయా 25:30; యోవేలు 3:16; ఆమోసు 3:8; హోషేయ 11:10 చూడు. [16]"ఏడు ఉరుములు" అక్షరార్థమైన తర్జుమా. [17]ప్రకటనలో కొనసాగిన విధానాన్ని గూర్చి కొన్ని రహస్యాలను యిది మనకు యిస్తుంది. యోహాను దర్శనాన్ని చూస్తూ వింటూ ఉండగా అతడు వ్రాస్తున్నట్టున్నాడు. [18]ముద్రకున్న మూడు ఉద్దేశాలను నొక్కి చెప్పాం: (1) సొంతగానితనాన్ని సూచిస్తుంది, (2) అసలైనదని నిర్ధారించడానికి, (3) సమాచారాన్ని భద్రపరచడానికి. అపొకలిప్టిక్ సాహిత్యంలో ముద్రలకు వేరే ఉద్దేశం ఉంటుంది. విషయాలను దాచడానికి. (దానియేలు 12:4ను ప్రకటన 22:10తో పోల్చి చూడు.) 10:4లో "ముద్రించు" అంటే, "వ్రాయవద్దని" అర్థం. (అక్షరార్థంగా "ముద్రించడం" కాదు). [19]పరదైసులోనికి కొనిపోబడినప్పుడు చూచిన మనిషి (పౌలు) చూచిన సంగతులు చెప్పకుండ చేసినదానికి దీన్ని పోల్చవచ్చు (2 కొరింథీయులకు 12:4). [20]ఉరుము తరచుగా తుఫానును ప్రకటిస్తుందని, బైబిల్లో ఉరుము అనేది భయంకరత్వము, శక్తి, తీర్పు అని అనేకమంది వ్యాఖ్యానకర్తలు భావించారు (ఉదాహరణకు, ప్రకటన 4:5; 6:1; 8:5; 11:19; 14:2; 16:18; 19:6 చూడు). భక్తిహీనుల మీద దేవుని అధికమైన తీర్పులను సూచించడం ఈ ఏడు ఉరుముల సందేశమని కొందరంటారు. కీర్తనలు 29తో కూడ కొందరు సంబంధాన్ని చూసారు రబ్బీలు దీన్ని "ఏడు ఉరుముల కీర్తన" అని పిలుస్తారు. ఉరుము

దేవుని స్వరమని యిందులో ఏడుసార్లు ప్రస్తావించబడింది. లేఖనాల్లో దేవుని స్వరం తరచుగా ఉరుముతో పోల్చబడింది (యోబు 26:14; 37:5; యోహాను 12:28, 29).

[21]ఈ పాయింటు మీద వ్యాఖ్యానకర్తలు బహు క్రియేటివ్‌గా ఉన్నారు. "భక్తిహీనులకు దేవుడు యిక ఏ హెచ్చరిక యివ్వడు" అనే దానినుండి "మన మనస్సులు అంతవరకే పడతాయనేవరకు" అనేక కారణాలివ్వడానికి ప్రయత్నించారు. [22]Morris, 135. [23]William Hendriksen, *More Than Conquerors* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 150. [24]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 225. [25]ప్రకటన 10లోని మొదటి భాగం, దానియేలు దర్శనంలోని చివరి భాగం వంటిది (దానియేలు 12). ఆ రెండు ఏ విషయంలో ఒకటిగా ఉన్నాయో, ఏ విషయంలో వ్యత్యాసంగా ఉన్నాయో తెలిసికొనడానికి నీవు వాటిని పోల్చి చూడవచ్చు. [26]ప్రమాణాలు చేసేటప్పుడు కొందరు బైబిలు మీద చేతులుంచడానికి నిరాకరిస్తారు గాని, పరలోకంవైపు చేతులు చాపడానికి యిష్టపడతారు. ఆ రెండును ఒకే విషయాన్ని సూచిస్తున్నాయన్నట్టు, ప్రాథమికంగా, వారికి తెలియకపోవచ్చు. [27]దేవుని వర్ణన నేరుగా చేయబడిన ప్రమాణంతో సంబంధం కలిగియుంది. దేవుడు నిత్యుడును సమస్తమునకు సృష్టికర్తయై ఉన్నందున, ఆయన సమస్తాన్ని ఏలువాడై – తాను వాగ్దానం చేసినవి జరిగించువాడై యున్నాడు. [28]బైబిలు కాలంలో అప్రమాణాలకు వ్యతిరేకంగా బైబిలు బోధించింది (మత్తయి 5:34, 36; యాకోబు 5:12); మనం మాట నిలుపుకునేవారమైతే దేవుని ఎలలోనికి తీసికొని రావడం అనవసరం. మరోవైపు, సాంఘీక ప్రమాణాలకు బైబిలు అనుమతినిస్తుంది (సంఖ్యాకాండము 5:19; నెహెమ్యా 5:12; మత్తయి 26:63, 64) దేవుని సముఖములో చేయబడిన ప్రమాణాలకు కూడ (అపొస్తలుల కార్యములు 18:18; హెబ్రీయులకు 6:16). ఏ ప్రమాణమైన చేయబడక ముందు భద్రంగా ఆలోచించాలి – చేస్తే మాత్రం దాన్ని నిలబెట్టుకోవాలి (సంఖ్యాకాండము 30:2). [29]*Chronos* అనే మాటనుండి మనకు "chronology" అనేది వచ్చింది. [30]"కాలము" జీవితంలో జరిగిన సంభవాలను వరుసగా మాట్లాడే విధానం. "సమయమనేది యికను ఉండదు" అని మాట్లాడడం సరి కాకపోవచ్చు – నిత్యత్వంలో సంభవాల క్రమం ఉంటుంది గనుక.

[31]*Chronos*ను "ఆలస్యమని" తర్జుమా చేసిన మరో లేఖన భాగం హెబ్రీయులకు 10:37 చూడు (KJVలో "tarry" అని ఉంది). [32]మత్తయి 13:11; లూకా 8:10; 1 కొరింథీయులకు 4:1; ఎఫెసీయులకు 6:19; కొలస్సయులకు 4:3లను చూడు. [33]అప్పుడప్పుడు, క్రొత్త నిబంధనలో "మర్మము" అనే మాటకు ఈ అర్థముంది (1 కొరింథీయులకు 13:2;14:2లను చూడు). అయినా, "సాంకేతిక భావంలో" ఉపయోగించినప్పుడు, ఒకప్పుడు "దాచిపెట్టబడి" యిప్పుడు బయలుపరచిన అనే అర్థం వస్తుంది. ప్రకటన గ్రంథంలో సహా, "మర్మము" అనే పదం ఉపయోగింపబడినా, వివరణ దానివెంట వస్తుంది (1:20; 17:5, 7). [34]బయలుపరచేదానికి తగినవన్నట్టు దేవుడు భావించనియెడల త్వరలోనే దొరికిపోతారు. [35]ఇక్కడ నొక్కి పలికింది యూదా ప్రవక్తలను కావచ్చు. కాని మొదటి శతాబ్దంలో క్రైస్తవ ప్రవక్తలు కూడ ఉన్నారు (అపొస్తలుల కార్యములు 13:1; 15:32; 21:10; 1 కొరింథీయులకు 12:28, 29; 14:29, 32; ఎఫెసీయులకు 2:20; 3:5; 4:11). "ప్రవక్త" అంటే దైవ ప్రేరేపణతో దేవుని పట్ల పలుకువాడు. [36]Wilcock, 101. [37]John Greenleaf Whittier, in *Miriam* (quoted in David F. Burgess, comp., *Encyclopedia of Sermon Illustrations* [St. Louis: Concordia Publishing House, 1988], 23-24. [38]ఈ పాఠమును ప్రసంగముగా ఉపయోగిస్తే, క్రైస్తవేతరులు దేవునియొద్దకు ఎలాగు వచ్చేది, తప్పిన క్రైస్తవుడు దేవుని యొద్దకు తిరిగేది ఎలాగో వివరించు. [39]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 48. [40]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 51.

[41]D. T. Niles, *As Seeing the Invisible: A Study of the Book of Revelation* (New York: Harper & Brothers Publishers, 1961), 149. [42]Ibid., 149. [43]R. C. H. Lenski, *Interpretation of St. John's Revelation* (Columbus, Ohio: Wartburg Press, 1951), 310.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఏడవ ముద్రకు ఆరవ ముద్రకు మధ్య "అంతరాయం" కలిగింది. ఇప్పుడు ఏడవ బూరకును ఆరవ బూరకును మధ్య "అంతరాయం" ఏర్పడింది. ఈ రెండు "అంతరాయాలకు" మధ్యగల వ్యత్యాసమేమి?
2. మనకు ఈ "అంతరాయాలవలన" కలిగిన మేలేమి? (ప్రయోజనమేమి?)
3. ప్రకటన పతనాన్ని ప్రారంభింపక ముందు దూతలను నీవెలా చిత్రించు కున్నావు? ఎందుకు?
4. 10వ అధ్యాయంలోని మహా శక్తివంతుడైన దేవదూతను వర్ణించు. ఈ వర్ణన నీ మనస్సుపైన ఎట్టి ప్రభావాన్ని కనుపరచుతుంది?
5. చిన్న పుస్తకం ఏమై ఉంటుందని నీ భావన?
6. ఏడు ఉరుముల సందేశాన్ని యోహానును వ్రాయనీయని కారణమేమని నీ ఆలోచన?
7. 6వ వచనంలో "ఆలస్యము" అనే పదాన్ని చర్చించు.
8. "దేవుని మర్మము" అని 7వ వచనపు ప్రయోగపు అర్థాన్ని చర్చించు.



**చిన్న పుస్తకముతో దూత (10:1, 2)**